5114
కథా నిలయం
5114
శ్రీకాకుళం

# శోభకృతు

ఉగాది పురుషుని ఆహ్వానించటానికి అప్పుడే ఈ శిశిరాంతంలోనే వసంతాలంకరణతో సిద్ధమైంది ప్రకృతి కన్య, మనస్సులోని కోరికలలాగా, హృదయంలోని సౌందర్యంలాగా మొలుకూచినా విరబూచి, తెగచిగిర్చి పచ్చగా నిండుగా నిలవాయి చెట్టూచేమలు, కోయిల ఆహ్వానగీతికలతో మన్మథుడు దోబూచులాడుతున్నాడు. ఒకవంక ముదురుతూన్న ఎండలు శరీరానికి తాపం కలిగించుతూన్న పెండ్లి పిలుపులలా వినవచ్చే కోకిల కుహుకుహురావాలు, మనస్సును మత్తెక్కింపజేసే మల్లికా సౌరభాలు, ఒకవంక-గుమ్మ్మగానున్న పూతతో-పిందెలతో మరొకవంక మానిని చెక్కిళ్ళపై లాస్యమాడే మధుర లజ్జాకాంతులవలె నున్న లేచివుళ్ళతోవున్న మామిళ్ళు, పలు హృదయాన్ని అనిర్వచనీయానందంతో తేల్చివేస్తున్నాయి.

అరుణోదయంకై నిరీక్షిస్తూన్న అరవికసిత పద్మంలాగ అరగంటనుండి అరవింద అలా డాబా పిట్టగోడపై నిల్చునే వుంది మధుమూర్తికోసం ఆత్రంగా ఎదురుచూస్తూ, అరగంట

కాదు; ఆరుగంటలైనా అతడి జాడలేదుకదా! ఆలమం
గృహోన్ముఖ మయ్యాయి. అస్తాద్రి అరుణరాగ రంజిత
అనేక వ్యాసంగాలతో వూరివెంటబడ్డ జనావళి అం
క్రమంగా నిజనివాసాలు జేరుకుంటున్నారు. అస్తమయంకూ
అయిపోయింది.

"హమ్మయ్య, కడకెలాగైతే వచ్చారు. ఇప్పటికైన
ఇల్లు గుర్తుకు వచ్చింది" అంది అరవింద అప్పుడే. ఇల్లుజే
మధుమూర్తిని కొంచెం సంతోషంగా కొంచెం నిష్ఠురం

"నయం ఇప్పుడైనా వచ్చాను—అందుకు సంతోషించ
అన్నాడు తేలికగా మధు.

"అయ్యో, లోపాల్ని సమర్థించుకోవడం ఎంతచక
వచ్చును? ఇంతకూ కాయా, పండా?"

"పండే ననుకో; కాని తీపికాదు," నసిగాడు; "
పుల్లన, కొద్ది వగరు కూడాను."

"అంటే?"

"ఏముంది? రేపు చస్తే సెలవివ్వనన్నాడు ఆఫీసర్."

"ఆఁ" నిరుత్సాహంగా కూలబడిపోయింది కుర్చీ
అరవింద.

"రేపటినుంచి నాలుగురోజులు కాక, ఉగాదిన
నాలుగురోజులు సెలవు గ్రాంటుచేశాడు."

"ఎందుకూ? ఆకులెత్తిపోయడానికా పండగైపోయ
ఉగాదికి ముందురోజునకూడ ఆఫీసుకు ఆఘోరిస్తే ఇక ఎప్ప

ప్పుడి? పండగేమిటి?"

"ఆ ఫర్వాలేదు. మా భేషుగ్గా వుంటుంది" తేలికగా నేశాడు మధుమూర్తి. "ఎలాగు రేపుఉదయం ప్రయాణం నుకున్నాంగా? నేనుండిపోతాను, నువ్వు ఒక్కతెవూ ళ్లు."

ఏమనుప్పను ఖం పెట్టేసింది అరవింద. "అయితే యీ డగకూ రారన్నమాట! పెళ్లై రెండేళ్లైంది. ఒక్క దైనా ఒక్క పండుగకైనా వచ్చారా? ఎప్పటికప్పుడు ఏదో తో తప్పించుకుంటున్నారు."

"ఏం చేస్తాం మరి-ఎప్పటికప్పుడు వీలులేకకాని నాకు త్రం అయిష్టమా? నాకుమాత్రం రావాలని వుండదూ? నాలుగ్రోజులు సెలవులున్నాయి గనుక ఉగాదినాడు యల్దేరి వస్తానులే."

"పండుగనాడు వుదయం బయల్దేరి సాయంత్రాని స్తారా? అందరిచేతా నవ్వించుకోనేందుకు?"

"నాన్సెన్స్. ఎవరా నవ్వేది? ప్రత్యేకంగా 'ఇవ్వేళ డగా' అని ఎక్కడైనా వ్రాసిపెట్టి వుందేమిటి? మనకెప్పుడు ంతోషంగా వుంటే అప్పుడే పండుగ."

"అవును మరి. ఎలాగో ఓలాగు సరిపెట్టుకోకపోతే లా మరి?" కోపం పట్టలేకపోయింది. "అయినా యిదేం ఆఫీ బాబూ? వాళ్లెప్పుడూ సరదాగా అత్తవారిళ్లకు వెళ్ళరు? మాత్రం తెలియద్దూ?

"సరిపోయింది. మా ఆఫీసర్ అరవయ్యోపడిలో ఉన్నాడు. ఇంకా అత్తవారూ, ముచ్చటా ఏమిటి?"

"సరే, పోనీ ఒకప్పుడు వెళ్ళినవాడు కాదా! ఇప్పుడాయన అల్లుళ్ళను తీసి తెచ్చుకోడా?" ఉక్రోషంగా అంది అరవింద.

పకపకా నవ్వాడు మధు. "ఆయనకి పిల్లలోకటుంటే అల్లుళ్ళసంగతి తర్వాత ఆలోచించవచ్చు. ఆయన విషయమంటావా? ఏమో-అత్తారింటికి వెళ్ళాడో లేక శాశ్వతంగా అత్తవారింట్లోనే తిష్టవేశాడో మన కనవసరం. ఆయన ఆఫీ నేను క్రింది ఉద్యోగస్థుని, అంతే. సెలవు యివ్వటానికి యి పోవటానికీ ఆయన కధికారం వుంది. అదీగాక అదేమ ఆఫీసా, అత్తారిల్లా అడిగినవన్ని తీర్చేయటానికి! అడిగిన డెల్లా సెలవు దొరుతుందా?"

ఊఁ. అసలు మీకే యిష్టం లేదన్నమాట రావ నికి?" అని తనలోతను అనుకుంటున్నట్టు" ఇక యిటువం మనిషి అక్కడసలు గట్టిగా అడిగారన్న నమ్మకమేమిటి? అ గితే ఇవ్వరా ఏమిటి ఆ ఆఫీసర్ మాత్రం?" అంది.

"ఊఁ" నిట్టూర్చాడు మధుమూర్తి. "నువ్వలాగం నేనేం చెప్పను. సెలవు యివ్వకపోతే నీ ముఖమెంత మా పోతుందో, ఎలా ఏడుస్తావో, ఆయననూ నన్నూ కలగలి ఎన్ని తిడతావో వర్ణించి చెప్పాక కాదూ ఈ మాత్రమైన యిచ్చారు!"

వచ్చీరాని నవ్వాపుకుంటూ, "చాల్లెండి. మీరు ఆఫీ సర్లు అయ్యాక అయినా కాస్త ఈ అనుభవాలు గుర్తుంచు కోండి. ఎవర్నీ ఇలా ఏడిపించకండి."

"ఓహో! అయితే నువ్వే ఆఫీసరైతే ఏళ్ళకాలం ఇలా సెలవులిచ్చేసి అల్లుళ్ళను అత్తారిళ్ళమీదికి దండెత్తిస్తా వన్నమాట? అందుకే అలా చదువూ సంధ్యా లేకుండా వంటింట్లో పడుండమన్నాడు దేవుడు. నాకే అధికారంవుంటేనా సంక్రాంతిలూ, ఉగాదిలూ క్యాన్సిల్ చేసి పారేసి మూడు లల అరవై వర్కింగ్ డేస్ చేసేద్దును"

ఈ సారి అరవిందకు నిజంగా చాలా కోపంవచ్చింది.

"అలాగా? పాపం! అందుకే అలా ప్రమోషన్ లేకుండా మూడేళ్ళనుండి ఉన్నచోటే పడివున్నారు," అంది వెక్కి రింపుగా.

"ఆఁ, ఏమన్నావ్?"

"మీ రేమన్నారు?" కొంటెసవాలుకు కొంటెసవాలే దురైంది. ఫలితంగా పకపకల నవ్వుల పువ్వులు వెల్లి విరసి సంతోషంలో సమస్య తాత్కాలికంగా విస్మరింపబడింది.

# 2

"టైమవచ్చింది, ఇంకా అలాగే కూర్చున్నావేం?" అనడిగాడు మధుమూర్తి అరవిందను, మర్నాడుదయం.

"నేను వెళ్ళడం లేదు." ముక్తసరిగా జవాబిచ్చింది. అతడివైపు చూడకుండానే,

"ఏం?" ముఖం చిట్లించి అడిగాడు.

"నలుగురిలోను నగుబాట్లు ఇష్టంలేక." ఈ సారి కంఠ స్వరం కొంచెం తీవ్రంగా వుంది.

"అంటే?"

కోపంగా తలెత్తింది అరవింద. మళ్ళీ అంతలో సర్దుకుని వూరికేనే, ఇక్కడ మాత్రం లేదేమిటి పండగ. ప్రత్యేక పుట్టింటికే వెళ్ళాలా?" అంటూ అక్కడనుంచి లేచిపోయిం కాని ఆమెను మధుమూర్తి పోనివ్వలేదు. ఆమెను పట్టు ఆపాడు.

"ఏమిటే కోపం? నేను రావడం లేదనేనా" అరవిం మాట్లాడలేదు. బలవంతంగా కన్నీళ్ళను అదిమిపెడుతూ త వాల్చి కూర్చుంది.

"తెల్లబోయాడు మధు. "నిన్నేమనుకోను? పెంకిదా వనుకోనా; అమాయకురాలవనుకోనా? ఆఫీసులో సెల దొరకనిదానికి నేనేం చేయగలను చెప్పు."

"అవును. మీకదంతా తెలియక విషయంగా కన్పిస్తూంది. కాని అది నా కెంత తలవంపులో మీరు ఆలోచించటంలేదు. పెళ్లైనది లగాయతు ఇంతవరకూ అసలు ఎప్పుడైనా, ఏ పండగకైనా వచ్చారా చెప్పండి మీరు? మనిద్దరికీ సామరస్యమే లేదనీ, ఏదో పెద్ద అగాధం మన నడుమ వుందనీ వాళ్ళనుకుంటున్నారు."

నిర్ఘాంతపోయిన మధు మాట్లాడలేకపోయాడు. తిరిగి అరవింద అన్నది. "అక్కయ్యలూ, బావలూ చక్కగా ప్రతి పండగకు వస్తారు. నాకా అదృష్టం లేదుకదా ఎప్పుడూనూ వాళ్ళకనుమానం వచ్చిందంటే రాదూమరి? పోనీండి, వాళ్ళ చేత అనుమానంగా అడిగించుకునేకంటే ఇక్కడుండిపోతేనే మంచిది."

"నిజమే అరవిందా. ఈ విషయాలన్నీ నే నెప్పుడూ ఆలోచించలేదు సుమా. అయితే ఏం చేద్దాం ఇప్పుడు?"

"చేసే దేముంది; వెళ్ళకుండా నోరుమూసుకూర్చోవటమే. అంతకంటే చేయగలిగినదేముంది గనుక?"

"చూడు, అసలు వెళ్ళకపోవడం మంచిది కాదు. నా మాట విను. నీవు ఇవ్వాళ వెళ్ళిపో, నేను తర్వాత-అంటే ఆ రోజున బయల్దేరి వస్తాను. అసలు వెళ్ళక పోవడంకంటే ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళడం మంచిదిగా?"

"ఓ మాట చెప్తాను వింటారా?"

"ఏమిటది?"

"ఉగాది ముందురోజు సాయంత్రం నాలుగుగంటలక ఆఫీసు పనై పోతుందిగా మీకు?"

"అవును!"

"ఆ వెంటనే ఓ టాక్సీలో వెళ్ళిపోదాం మావూ రాత్రి ఏ పదికొండుగంటల ప్రాంతానికో వెళ్ళిపోతాం,"

"బాగుంది, చాలా బాగుంది, వచ్చే జన్మలో ఆఫీసర్ భార్యవో, జమీందారు భార్యవో అయి అటువం ముచ్చట్లన్నీ తీర్చుకొందువుగాని, ఈ రెండువందల జీతగా భార్యగా గాదు."

చర్రున కోపం వచ్చింది అరవిందకు. రోషంగా నిల్చుంది. "డబ్బా, డబ్బు! డబ్బు మినహా లోకంలే మీకు. డబ్బుసమస్యలు మనం బతికినంతకాలం వుంటాయి సరదాలు మళ్ళీ మళ్ళీరావు."

మధుమూర్తికి కూడా బాగా కోపం వచ్చింది.

"అందుకని ఓ యాభైరూపాయలు తగలేసుకుని వె లంటావ్? ఇలా తలకు మించిన ఖర్చులు చేస్తే ఆ తరా ఎంత విచారించవలసి వుంటుందో తెలుసా"?

"విచారించడం దేనికి? మా నాన్న నడిగి ఇచ్చేస్తా లెండి ఆ డబ్బు." "నోర్ముయ్" ఉగ్రుడైపోయాడు మధ "అహంకారంగా మాట్లాడకు. పండగకు వెళ్ళిన ఖర్చుల

నా నాన్నను దేవిరించుకొనేంత హీనుడిని కాదులే. ఉన్నం తలో వుంటాను. సరే నే చెప్పేదంతా అయ్యింది. నీకిష్టమైతే వెళ్ళు. స్టేషనుకు దిగబెడతాను. లేకుంటే లేదు." కోపంతో అక్కడనుంచి లేచిపోయాడు.

పట్టరాని ఆగ్రహం జెందిన అరవింద మౌనంగా ప్రయాణానికి సిద్ధంకాసాగింది. స్టేషనుకు వెళ్ళేవరకూ ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. చాలా ముభావంగా వున్నారు.

"మళ్ళీ ఎప్పుడొస్తావ్?" వెయిటింగ్ రూమ్‌లో అడిగాడు మధు భార్యను;

అరవింద మాట్లాడలేదు. ఆమెముఖంలో ఉదయం ఆవరించుకొన్న క్రోధరేఖలు ఇంకా అలాగే వున్నాయి.

రైలు కదలబోతుండగా అడిగింది అరవింద "అయితే రోజు వస్తారన్నమాట మీరు?"

"రాను" ఖండితంగా అన్నాడు మధు. "నేను రావాలనుకున్నదానవైతే అలాగుండకు. సరే. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి."

ఆరవింద మాత్రం తీసిపోయిందా?" అతడిమాట లతడికే త్రిప్పికొట్టింది" వ్రాయను. వ్రాయాలనుకుంటే అలా మాట్లాడతారా?" అంటూ ముఖం త్రిప్పుకుంది.

ఇంకా రైలు కదలకుండానే గబగబా వెళ్ళిపోయాడు మధు. అతడి నడకలో ఆగ్రహం స్పష్టంగా ద్యోతకమైంది.

# 3

ఏదో కోపంకొద్దీ అన్నా. అక్కడికి వెళ్లాక కోపం తగ్గి అరవింద ఉత్తరం వ్రాయగలదని అనుకున్న మధు వూహ తప్పిపోయింది. అరవింద జాబు వ్రాయలేదు. కాని మధు మూర్తికి కోపం రాలేదు. 'నిజమేలే పాపం. తనసరదా తనది. కోపం రావడం సహజమే' అనుకున్నాడు.

ఉగాది రేపనగా ఇవ్వాళ మరీ అతడి ఆలోచనలు అర విందమీదకు పోసాగాయి. వదినగార్లూ, మరదళ్లూ, తోడల్లుళ్లూ అంతా వచ్చివుంటారీపాటికి. నేనే లేను. పాపం, అరవిందకు నిజంగా చిన్నతనమే. ఈ సమయంలో నేను వెళ్తే ఎంతై[illegible] సంతోషిస్తుంది. ఆమెకోపం పోగొట్టి తీసుకురావ[illegible] ఎటూ వెళ్ళక తప్పదు. 'పోనీ ఓ యాభై రూపాయల[illegible] అయ్యాయి. అరవింద సంతోషంకోసమైనా ఇప్పుడు వెళ్[illegible] అన్పించింది.

ఆలోచనలోవున్న మధుమూర్తికి తోటివారంతా పెద్దకోలాహలంగా ఫైళ్లు కట్టిపెట్టి కుర్చీలు త్రోసుకుంటూ ఇండ్లకు వెళ్ళేసందడి చెవినిపడింది. 'రేపు ఉగాది పండగకు అవికొని తీసుకుపోవాలి. ఇవి కొనుక్కోవాలి' అవి ఒకరితో ఒకరు చెప్పుకొంటున్నారు.

"ఏమోయ్, నువ్వింకా కుర్చీకంటుకు పోయావ్? అవునులే. శ్రీమతి ఇక్కడ లేదుగా! అవీ ఇవీ కొనేగొడవ తప్పిపోయింది" అని ఓ విసురు విసిరిపోయాడు ఒకడు.

ఆ మాటలు విన్న మధు ఆలోచనావాహిని నూతన మార్గం తొక్కింది 'రేపు పండగైతే ఏమిటింత కోలాహలం? ఇంత హడావుడి చేయనిదే పండగ గడవదా? ఒక సంవత్సరం గడచి మరొక సంవత్సరం ప్రవేశించబోతూంది! అయితే? ఇదివరకు ఎన్ని సంవత్సరాలు గడవలేదు-ఇకముందు ఎన్ని గడువవు! శుభకృతు యీ రోజుతో ఆఖరు రేపు శోభకృతు వస్తుంది శుభకృతు ఏమి జరిగించింది? ఇక శోభకృతు ఏమి జరగబోయబోతోంది? అంతా వెర్రి ఎప్పటి ఎదురు బొదురు లేని జీవితాలే!'

"మిస్టర్ మధూ, ఒక శుభవార్త" అని నవ్వుతూ వచ్చి చిరంజీవిరావు మధు జబ్బ విరిగేటట్లు ఒక్క చరుపు చరిచాడు.

"ఏమిటి?" మామూలుగానే అడిగాడు మధుమూర్తి.

"చెప్పుకోగలవా?"

"చెప్పూ, కాసిని కాఫీనీళ్లుపోస్తాను ముఖాన"

"అలాగయితే అసలు చెప్పను. మంచిపార్టీ ప్రామిస్ చేయి ముందు. అప్పుడు చెప్తాను"

"సరే అలాగే. ముందు త్వరగా ఏడవ్వోయ్"

"ఓరి వాజమ్మా, నేను శుభవార్త చెప్తూంటే నన్నే ఏడవమంటావా? అవునులే, అదీ నిజమే మరి. మేమింకా యిలాగా పడుంటే నువ్వు గెజిటెడ్ ఆఫీసర్ వైపోయావని ఒకవంక ఏడుపుకూడా వస్తోంది, చెప్పొద్దూ?"

అది ఆఫీసనికూడా మరచిపోయి కుర్చీమీదనుంచి ఒక్క ఎగురు ఎగిరి డ్రాయరుమీద నిల్చున్నాడు మధుమూర్తి. "నిజమేనట్రా! నాకు ప్రమోషను వొచ్చిందా? నిజమే?"

"నిజమే కాని దిగు క్రిందికి. ఇది ఆఫీసు. ఆఫీసర్ ఇంకా ఆ రూమ్‌లోనే వున్నాడు." క్రిందికిలాంగ్ జంపులాగా ఒక్క ఉరుకు ఉరికాడు మధు. 'ఇప్పుడు చెప్పు వివరంగా'

'హైద్రాబాద్‌లో హెడ్డాఫీసులో రిటైరైన ఆఫీసర్ స్థానే నిన్ను కూర్చోబెట్టబోతున్నారని అనధికారవార్త. నాల్గు రోజులలో నీకు అధికారపూర్వకంగా తెలియజేయబడ వచ్చు."

చిరంజీవి మాటలు పూర్తికాకుండానే ప్యూన్ వచ్చి "ఆఫీసర్ పిలుస్తున్నా"రంటూ తోడ్కొనిపోయాడు మధు మూర్తిని.

"నమస్కారమండి!" వినయంగా నిల్చున్నాడు మధు.

"కూర్చోవోయ్ అలా" చిరునవ్వులు చిందించాడు ఆఫీసర్.

"అలాగేలెండి" అన్నాడేకాని కూర్చోలేదు మధు.

మళ్ళీ చిరునవ్వు చిలికించాడు ఆఫీసర్. "నాకు తెలుసు. నువ్వెప్పుడూ నా ఎదుట కూర్చోవు. నీ ఈ అతి వినయమే నన్ను ముగ్ధుడిని చేసింది. నువ్వు ఎప్పుడూ సెలవడిగినా నే నివ్వలేదు. అయినా నీకు నాపై కోపంలేదు. సింహం, చండ ప్రచండుడు, కర్కోటకుడు మొదలైనపదాలతో నన్నెప్పుడూ

వ్యాఖ్యానించలేదు. ఎప్పుడూ 'పని-పని' పని తర్వాతే నీకు ఏదైనా. నీలాంటి మనిషే. విధ్యుక్తధర్మం నిర్వర్తించగలడు. పదిమందిచేత నిర్వర్తింప జేయగలడు!"

"మీకు నాపై ఎంత ప్రేమండీ!" మందహాసంతో అన్నాడు మధు.

"ఉండుమరీ. ఎంత ప్రేమో వట్టిమాటలతో చెప్తే ఏం ప్రయోజనం? మన హెడ్డాఫీసులో అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టు ఖాళీ అయ్యింది కదూ? దానికి ఎవరైనా బాధ్యతాయుతమైన వ్యక్తిని సెలెక్టు చేయమని నాకు నెలరోజుల కిందట వ్రాశారు. నిన్ను రికమెండ్ చేస్తూ వ్రాశాను. నీకు చెప్పలేదనుకో? ఇదుగో ఆమోదిస్తూ యివ్వాళ ఆర్డర్సు వచ్చాయి. ఇక నువ్వు ఆఫీసర్వి."

సంతోషంతో మాట్లాడలేకపోయాడు మధు.

వెంటనే ఆఫీసర్ కాళ్లు కండ్లకద్దుకోవాలన్పించింది కాని బాగుండదని మానేశాడు.

"తండ్రిలాగా యింత మేలుచేశారు-ఎలా కృతజ్ఞతలు చెప్పాలో నాకు బోధపడడం లేదండి. నే నెప్పుడు మిమ్మల్ని అడగనైనా అడగలేదు.

"అర్హతను గుర్తించడం మనవిధి. నా ధర్మాన్ని నేను నిర్వర్తించాను. కాని విశేషమేమీలేదు. వెళ్ళి, శుభవార్త అందరిచెవినా వేసుకోమరి. టైమైంది, ఇక వెళ్దామా!" అంటూ లేచాడు.

"చిత్తం" అంటూనే బయటకు పరుగెట్టాడు మధు మూర్తి. వెలుపల వేచివున్న మిత్రబృందం యిచ్చిన కరచాలనాలతో అతడిచెయ్యి నలిగిపోయింది. అందరూకలిసి హోటల్‌పై దాడిచేశారు.

స్వేచ్ఛగా ఆర్డర్లు జారీచేయసాగారు ఎవరిమట్టుకు వారు.

ఒరేయ్, మీరు హోటల్ హోటలంతా తిన్నా నాకేమీ అభ్యంతరంలేదు. కానీ త్వరగా పావుగంటలో ఫినిష్ చేసెయ్యాలి మరి ముందే చెపుతున్నాను" అన్నాడు మధు.

"అవునవును. మరి మళ్ళీ సినిమాకికూడా వెళ్ళాలి కదూ?" అన్నాడు చిరంజీవి.

"ఏడిశావు లేవోయ్, ఒకటయ్యాక ఒకటి" చిరుకోపం ప్రదర్శించాడు మధు.

"నాకు వేరే పనుంది, త్వరగా పోవాలి"

"ఏమిట్రోయ్, అప్పుడే ఆఫీసర్‌లా అధికారం చెలాయించేస్తున్నావ్? నువ్వు మాకు ఆఫీసర్‌వి కాదు. హైద్రాబాద్ ఆఫీసులో"

"ఛ. అదికాదురా" మధు కొంచెం తగ్గాడు. "ఆఫీసరైతే స్నేహితులం కాకపోయామేమిటి కాని, నేనిప్పుడే వూరు వెళ్ళిపోవాలి. ఊరునుంచి వచ్చాక ఒకటికాదు, రెండు పిక్చర్సు చూపెట్టడానికైనా నాకేమీ అభ్యంతరం లేదు. ప్లీజ్, ఇవాళ్టికి నన్ను వదిలేయండి"

"సరే, అనుగ్రహించాం. రెండు కాదు మూడు. అలా అయితే వదిలేస్తాం. తెల్లవారేసరికి తొందరగా పోయి భార్యామణికి నివేదించాలి మన ప్రయోజకత్వం."

# 4

"ఏమే అరవిందా, మీ ఆయన కేమైనా లంచం దండిగా ముట్టాలేమిటి వచ్చినందుకు? లేక మిగిలిన అల్లుళ్ళం దరికంటే ఏమైనా గొప్పవారా? ఎప్పుడూ రానేరారు. హాస్యంగా ఎత్తిపొడుపులూ మొదలెట్టారు అరవింద అక్కచెల్లెళ్ళు.

"అవును, నేనూ అదే అనుకొంటున్నాను. పోని ఆ ముక్క ఏదో స్పష్టంగా చెప్తే మన శక్తికొలదీ అలాగే తీరుస్తాంగా? పండుగయ్యాక అమ్మాయిని దిగబెట్టడానికి వెళ్ళినప్పుడు అడిగి తేల్చుకుంటాను అదేమిటో" అన్నాడు తండ్రి.

"అబ్బే, ఆయనటువంటివారు కాదు. సెలవుదొరకకే —" అన్నది అరవింద.

"ఇంతకీ నువ్వంటే ఇష్టమేనా?" తల్లి సూటిగా అడిగేసింది.

"ఛ, పాడు అనుమానాలూ మీరూనూ," విసుగ్గా లేచిపోయిం దక్కడనుంచి అరవింద. ఇలా లేచిందో లేదో అలా టెలిగ్రాం కేక విన్పించింది. ఆశ్చర్యపోతూ వెళ్ళి తీసుకుంది.

'ఎరైవింగ్ నైట్—మధు' టెలిగ్రాం సాయంత్రం నాలుగున్నరకు యిచ్చినట్లు వుంది. నిజంగా ఎంతో సంతోష మైంది అరవిందకు. 'తన కోపం పోగొట్టడానికే అతడు అలా రాత్రికి రాత్రికి వస్తున్నాడో' డబ్బుకు లెక్కజేయకుండానని కొంచెం గర్వంకూడా కలిగింది.

"అబ్బో, రాక రాక చాలా హఠాత్తుగా వూడిపడ్తు న్నారే! ఏం మర్యాదలు చేయాలో, ఎలా మసలుకోవాలో? ఏం యిచ్చుకోవాలో?" హాస్యాలు క్రొత్తదార్లు త్రొక్కాయి.

"అయితే ఈ రాత్రికి రాత్రి ఎలా వస్తాడట? రైల్వే టైం లేమైనా మారాయా?" సందేహం వెలిబుచ్చాడు తండ్రి.

"లేదు నాన్నా" అరవింద చెప్పింది. "టాక్సీమీద వస్తారు. ఆ రోజు అసలు అలాగే అనుకొన్నాం. కాని, ఏమో వీలవుతుందో లేదో నని నేను ముందు వచ్చేశాను, వస్తారో - రారో మళ్ళీ మీరంతా ఎగతాళి చేస్తారని చెప్పలేదింత వరకూ వస్తారని ఆశగానే వుంది నాకు,"

"ఏమో, ఏం ప్రయాణాలో, ఏం తెలివితక్కువ వ్యవహారాలో? రెండేళ్ళనుండి ఎప్పుడూ రానివాడు ఈ రాత్రికి

రాత్రి వచ్చిపడకపోతే ఏం మునిగిపోయింది? పోనీ రేపు ఉదయమైనా రాకూడదూ సావకాశంగా? ఇటువంటి ముహూర్తమే దొరికిందా యితగాడికి?'' తల తడుముకుంటూ గొణుక్కుంటూన్న తండ్రి ధోరణి ఏమీ అంతుపట్టలేదు అరవిందకు.

''ఏం నాన్నా, ఎప్పుడొస్తేనేం?'' మందస్వరంతో అడిగింది.

''చూడు, పైన ఆకాశమెలా వుందో? అమావాస్య అంధకారం, ఆ కారుమబ్బులు! ఇటువంటిరోజున అర్ధరాత్రి ప్రయాణాలా?'' విసుగుకున్నాడు.

గుండె గుభేలుమంది అరవిందకు. టైము ఏడుగంట లైంది. ఈపాటికి పట్నందాటి ఏ ఏడెనిమిది మైళ్లో వచ్చి వుంటుంది కారు, అంతా నిర్జనప్రదేశాలు. పల్లెటూళ్లు, అడ వులూను దార్లో. ఈ కార్లను నమ్మడానికి వీల్లేదు. ఎంత మంచికారుకైనా ఏ క్షణంలోనైనా ఏ మరమ్మత్తయినావచ్చి మొరాయించవచ్చు. అందులోనూ ఇటువంటి వాతావరణం. భగవాన్ ఎలా? ఆయనన్నట్టు ఎక్కడుంటేమాత్రం పండగ వెళ్ళకపోయిందా? వస్తూ వస్తూ ఏ శనిదేవత నెత్తిమీద వుండి ఆ మాటనిపించిందో కదా నాచేత? మొండిగా ఉత్తరం కూడా వ్రాయకపోతిని. అందుకే నాకోపం పోగొడదామని ఇలా హఠాత్తుగా తెగించి వచ్చేస్తున్నారు. రాత్రికి రాత్రి. దైవం నా పెంకితనానికి శిక్ష వేయదలచుకున్నాడా? భగ

వంతుడా? ఇంకెప్పుడూ యింత మూర్ఖంగా ప్రవర్తించను. చెంపలు వాయించుకుంటున్నాను. ఈ తప్పుకాయి. వారిని క్షేమంగా వుండేట్టు చూడు"

ఆ మొర ఆ ఏడుకొండలవానికి విన్పించిందో లేదో తెలియదు కాని, నెమ్మదిగా గాలి ప్రారంభమె చూస్తూండ గానే జంఝామారుతమై. భయంకరంగా ఈలలు వేస్తూ, చెట్లను అమూలాగ్రంగా వూపేస్తూ ప్రళయమారుతమై పోయింది. ఉరుములు మెరుపులతో వాన చెలరేగింది. జల జలారుస్తూన్న వాన పెళపెళా విరిగిపడుతూన్న చెట్లకొమ్మలు పెళపెళా ఉరుములు, కండ్లు మిరుమిట్లు గొలిపే మెరపులు, భూ నభోంతరాలన్నీ ఏక జలమయమైపోయాయి.

ఆ రాత్రంతా ఎక్కడా నిద్రలేదు అరవిందకు. అలా పలురకాల ఆలోచనలు బాధిస్తూండగా దైవప్రార్థన చేసు కుంటూ గడిపింది. అక్కలూ చెల్లెళ్లూ అంతా ఎవరి గదు లలో వారు హాయిగా పడుకున్నారు కాని, తల్లీతండ్రీకూడా అరవిందతోపాటు ఖంగారు పడ్తూనే వున్నారు. 'అమ్మాయ్ ఇతడింకా రాలేదమ్మా' అంటూ ఆత్రం వ్యక్తం చేస్తూనే వున్నారు.

పది దాటింది. పన్నెండు దాటింది; ఒంటిగంటైంది. వాయువేగం తగ్గింది కాని వాన తగ్గలేదు. రెండైంది; మూడు కూడా దాటింది. వాన తగ్గింది. ప్రాగ్దిశలో వేగుచుక్క

దర్శనమిచ్చింది. వాన పూర్తిగా తగ్గింది. ఆకసం మేఘ నిర్ముక్తమైంది.

తూర్పుదిక్కు అరుణరాగ రంజితమయింది. ప్రభాత శోభతో శోభకృతు అడుగుపెట్టింది. ఇంటింటా నూతనోత్తేజాన్ని, ఉల్లాసాన్ని వెల్లివిసిరింపజేస్తూ ఉగాది పర్వడిప్రొద్దు ప్రవేశించింది.

ఈ ఉదయంకోసం ఎంత ఆశతో ఎంత ఆత్రంగా నిరీక్షించిందో అరవింద అంతా నిరాశజెందింది ఏదో తెలియరాని నిర్లిప్తత ఆవరించేసింది. "ఫర్వాలేదే, బాగానేవుంటారు బహుశః బయలుదేరే వుండరు" అని యింట్లో అందరూ ధైర్యం చెప్పినా, ఆమెకు భయం తగ్గలేదు, పండక్కైపోయాక వస్తే అందరూ నవ్వుతారని భర్తను హేళనచేసిన ఆమె పండగ ఉదయమే ప్రయాణంకట్టింది. ఎందరూ చెప్పినా విన్పించుకోకుండా, "వెళ్ళాలి. నాకెక్కడా మతిలేదు. అసలు సంగతి మీకు తెలియదు. ఇందుకు పూర్తిగా నేనే కారణం. అందుకే నాకీ ఆందోళన" అంది.

# 5

బండివచ్చి గుమ్మంలో ఆగింది. అందరివద్దా వీడ్కోలు తీసుకొని అరవింద అప్పుడే మెట్లు దిగుతూంది అంతలో ఒక నల్లకారు దూసుకువచ్చి ఆగింది. అందరూ విస్మయంతో చూచి, తేరుకునేలోగానే నవ్వుతూ మధుమూర్తి దిగాడు అందులోనుండి. అది వీధి అనే సంగతికూడా విస్మరించి "వచ్చారా?" అంటూ విస్ఫారిత నేత్రాలతో, దరహాస వదనంతో ఎదురువెళ్ళింది అరవింద అతడికి.

"ఊఁ! వచ్చాను. ఎలా మళ్ళీ? అనేక గండాలు దాటి. అతి ఆనందకరమైన వార్తతో పద లోపలికి" నవ్వుతూ సమాధానం చెప్పిన అతడిని చూస్తూ మైమరచి పోయింది అరవింద. 'హమ్మయ్య. నాపై ఏమీ కోపంలేదు,' అనుకొంది తేలికపడిన హృదయంతో సరిగా మధుమూర్తి కూడా అలాగే అనుకొన్నాడు లోలోపల.

"రాక రాకవస్తూ ఎంత ఆందోళనపరిచేశావు అందర్నీ? ఇటువంటి ప్రయాణాలా చేయడం? అప్పుడే అమ్మాయి ప్రయాణం కట్టింది భయపడి." వాత్సల్యపూర్వకమైన అత్త గారి మామగారి సన్నసన్నని మందలింపులకు మధుమూర్తి చిరునగవే సమాధానమైంది.

"ఏమిటి హఠాత్తుగా యింతదయ కలిగింది నాపైకి అందుకే కాబోలు, రాత్రిఅంత ప్రళయం ఎదురైంది!" అంది అరవింద నవ్వుతూ మధుమూర్తి గదిలోకి వేపపువ్వు పచ్చడి తెచ్చియిస్తూ.

"ఈ ఉగాది పచ్చడి ఉన్నది చూశావ్?" హాస్యంగా మొదలుపెట్టాడు మధుమూర్తి. "జీవితార్థం యావత్తూ యిమిడివున్నది దీనిలో."

"చాలెద్దురూ. రాత్రి ఆ గాలివాన సమయంలో బేజారెత్తిపోయాననీ? ఎక్కడున్నారు ఆ సమయంలో?"

"చెప్పనీ మరి నన్ను. చూశావా మరి? రాత్రి నాకోసం అంతా ఖంగారెత్తిపోయావ్. బహుశః ఏడ్చికూడ వుంటావు" నాతో చెప్పడంలేదు. కానీ" అని సూటిగా చూచిన అతడి చూపులు ఆమె కండ్లలో నిజంగా నీళ్ళు నింపాయి.

"ఏడవనేమిటి మరి - మీరిలాంటి మొండిపనులు చేస్తుంటే!"

"ఆఁ! ఏడిచావ్. ఇప్పుడు నవ్వుతున్నావు. ఇంకాస్సే వుండి డ్యాన్సుకూడా చేస్తావేమో. పట్టరాని సంతోషంలో. ఈ భావాలన్నిటినీ కలగలపినదే. ఈ ఉగాది పచ్చడి. తీపి, చేదు, పులుపు అన్నీ యిందులోనే మిళితమయ్యాయి. జీవితంలో కొన్ని అనుభవాలు తీయగా, కొన్ని చేదుగా, మరి కొన్ని పుల్లగా వుంటాయి. ఈ ఉగాదిపచ్చడి నెంత ఆనం

దంతో స్వీకరిస్తున్నా అలాగే ఈ నవరసభరిత జీవితాన్ని కూడా అన్ని వేళలా సమభావంతో - ఒకతరి పొంగిపోకుండా మరొకతరి క్రుంగిపోకుండా ఆస్వాదిలి. ఎల్లప్పుడూ ఆశతో చూస్తూ ఆకాశవీధుల్లోనే విహరించే మానవులను ఏఏటా ఒక్కసారి ఆరంభంలోనే కాలపురుషుడు హెచ్చరిస్తాడన్న మాట 'జీవితం షడ్రుచుల సమ్మిశ్రితం సుమా!' అని."

"నిజమే!" అంది అరవింద.

ఆశ్చర్యం అభినయించాడు మధు. నువ్వు చాలా మారావు సుమా! మరోసారైతే నాకు మరో సుదీర్ఘమైన వుపన్యాస మిచ్చివుండే దానవు.

"……………"

"అయితే ఇంకెప్పుడూ అలా కోపం తెచ్చుకోవు కదూ నిష్కారణంగా?"

"తెచ్చుకోను."

"మంచిదానవు. ఇదంతా ఉగాది ప్రభావం. అయితే ఈ ఉగాది శుభవేళ ఓ శుభవార్త, శుభకృతు వెళ్తూవెళ్తూ నీకో శుభవార్త అందించే బాధ్యతను శోభకృతుపై వేసి పోయింది."

"ఏమిటో అది?"

"అమ్మాయిగారు మాటికీ, చీటికీ అలగనక్కర్లేకుండా దారి ఖర్చులు మా నాన్న ఇస్తాడులె'మ్మని బెదిరించ నవసరం లేకుండా...."

"ఛ. అలాగయితే నేను వినను. ఇదంతా వట్టి అబద్ధంలాగుం దసలు" కోపంగా పోబోయింది.

"మరి ఆ కోపమేకదూ వద్దన్నాను?" అంటూ చెయ్యి బట్టుకు ఆపాడు. "ఇప్పుడీ కారుమీదెలా వచ్చాననటావ్? కేవలం నువ్వు కోపగించినందుకే ననుకొంటున్నావా?"

"మరి?"

"అయ్యగారు ఆఫీసరయ్యారోయ్. ఆఫీసర్? ఆ శుభ వార్త కాస్తా నీకు చెప్పేవరకూ ఆగలేక ఎగిరివచ్చాను. వానా వరదా ఏమీ లెక్క-జేయకుండా."

"నిజమే?" ఆశ్చర్యంతో ఆనందంతో నిజంగా నాట్యం చేసినంతపనీ చేసింది అరవింద.

"కానీ........" అంతలో నీళ్లుగారిపోయాడు మధు.

"ఊc. ఏమిటి?"

"మనం వెళ్ళబోయేది హైదరాబాద్. తీరా అక్క-డికి వెళ్లాక కారు వదిలేసి విమాన మెక్కు-తానని గొడవ పెట్టవుకదా?" అంటూనే పకపక నవ్వేశాడు. అరవిందకూడా శ్రుతి కలిపింది.

"శుభకృతు వెళుతూ వెళుతూ శుభాన్ని చేతిలో వుంచిపోయింది. చూడాలి - యిక ఈ శోభకృతు ఎంతటి

శోభల్ని వెదజల్లుతూంనో!" అన్నారు స్వగతంలాగ ఇద్దరూ ఒకేసారి పైకి.

విరిబూసిన వేప విరగబడి నవ్వింది. పూతతో పిందెతో గుమ్మటంలాగా ఉన్న గున్నమామిడి గుంభనంగా నవ్వింది. మామిడిగుబుర్ల చాటున నున్న కోయిల శ్రుతి కలిపింది.